**5**
**తరగతి**

# రాజీవ్ విద్యామిషన్, చిత్తూరు.
## ఫార్మాటివ్ అసెస్‌మెంట్ - 1
### విషయము : పరిసరాల విజ్ఞానం

పేరు ...............................................................................

| పరిశీలనాంశాలు → | పిల్లల భాగస్వామ్యం ప్రతి స్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|
| గరిష్ఠ మార్కులు | 10 మా. | 10 మా. | 10 మా. | 20 మా. | 50 మా. | |
| పొందిన మార్కులు | | | | | | |

**I. పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు :** **10 మా.**

- బోధనాభ్యసన ప్రక్రియలలో పిల్లలు మాట్లాడడం ప్రశ్నించడం.
- పాఠంలోని పట్టికలు నింపడం, ప్రతిచర్యలు.
- విషయాలకు స్థానిక అంశాలు జోడించడం, అనుభవాలు పంచుకోవడం.
- పటాన్ని పరిశీలించడం, వివరించడం. బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడంలో పాల్గొనే విధానం.
- జట్టు పనుల్లో పాల్గొనే విధం.
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.
- చర్చాంశాలపై పిల్లలు పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, పాఠం చివర అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనే తీరు.
- సమాచారాన్ని సేకరించడం, సేకరించిన సమాచారాన్ని వివరించడం, తమ అభిప్రాయాలు చెప్పడం.

**II. రాత అంశాలు :** **10 మా.**

- పాఠ్యపుస్తకంలోని అభ్యాస కృత్యాలు, పట్టికలు పూర్తి చేయడం.
- పాఠం మధ్యలో ఇచ్చిన ప్రశ్నలకు సొంతంగా సమాధానాలు రాయడం.
- సేకరించిన వివిధ సమాచార పట్టికలు వాటి గురించిన వివరాలు రాయడం ఉండడం.
- బొమ్మలు గీయడం, భాగాలు గుర్తించడం, పటంలో ప్రాంతాలు గుర్తించడం, పటాలు గీయడం.
- మనం ఏం నేర్చుకున్నాం అనే అభ్యాసాలు నోటు పుస్తకాలలో సొంతంగా రాయడం.
- పిల్లల పోర్టుఫోలియోలు, గోడపత్రికలో పరిసరాల విజ్ఞానంకు సంబంధించిన అంశాలు.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన ప్రశ్నలకు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం.

**III. ప్రాజెక్టు పనులు :** **2 x 5 =10 మా.**

- ముందుగా ప్రణాళిక తయారుచేయడం. • ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం.
- సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో నమోదు చేయడం.
- నమోదు చేసిన సమాచారాన్ని ప్రదర్శించడం, విశ్లేషించడం, వివరించడం. ◆ నివేదిక తయారు చేసి సమర్పించడం.

1. మీ ప్రాంతంలోని రైతులను కలిసి కింది వివరాలను సేకరించి, పట్టికను పూరించండి ?

| నెం. | రైతు పేరు | పండించే పంట | వాడుతున్న ఎరువులు | వాడుతున్న పనిముట్లు | పంటపై అభిప్రాయాలు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

2. మీ గ్రామ పరిసరాలలోని మొక్కలను పరిశీలించి, క్రింది పట్టికను పూరించండి.

| నెం. | పూల మొక్కలు | పండ్ల మొక్కలు | కూరగాయల మొక్కలు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

**IV. లఘు పరీక్ష :** (క్రింది ప్రశ్నలకు వెనుకపేజీలో జవాబులు వ్రాయండి.) **4 x 5 = 20 మా.**

1. జంతువులకు కూడా మనలాగే అవసరాలు ఉంటాయని మీరెలా చెప్పగలరు ?
2. రసాయన మందులు వాడడం మంచిదికాదు. ఎందుకు ?
3. మీ బడి తోటలోని మొక్కల రక్షణకు నీవు ఏఏ జాగ్రత్తలు తీసుకుంటావు ?
4. మొక్క మొలకెత్తడానికి ఎలాంటి పరిస్థితులు ఉండాలో తెలుసుకోవడానికి నీవు ఏఏ ప్రశ్నలు అడుగుతావు?